వన్యప్రాణులకు నీటి సదుపాయం కల్పించాలి

కవాడిగూడ, మార్చి 10: వన్యప్రాణులు వేసవి తాపానికి గురికాకుండా నీటి సదుపాయం కల్పించాలని, అందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు రాజకీయ పార్టీలు చొరవ చూపాలని ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ అధ్యక్షుడు సీహెచ్ రంగయ్య అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అడవులలో నీరులేక వన్యప్రాణులు అలమటిస్తున్నాయని అడవుల్లో నీటి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజలు కూడా ఇంటి వద్ద పక్షులు, కుక్కలకు ఉపయోగపడేలా చిన్న చిన్న నీటి తొట్లను ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వం ఆరెకటికల సమస్యలు పరిష్కరించాలి

కాచిగూడ, మార్చి 10: ఆరెకటికలను బీసీ'డి' నుంచి బీసీ'ఎ'లోకి మార్చాలని మాజీ ఫ్లోర్‌లీడర్ ఎస్.గోపాల్‌రావు ప్రభుత్వాన్ని కోరారు. కాచిగూడ నింబోలిఅడ్డా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. మహారాష్ట్రలో ఆరెకటికలు ఎస్సీ జాబితాలో కర్ణాటకలో బీసీ 'ఎ'లో ఉన్నారని గుర్తుచేశారు. నేడు సాయంత్రం నింబోలిఅడ్డా ఏకె భవన్‌లో ఎమ్మెల్యే డాక్టర్ జి.వివేక్ వెంకటస్వామికి అభినందన సభను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

రాష్ట్ర సాధనలో మిలియన్ మార్చ్ ప్రధాన భూమిక

కవాడిగూడ, మార్చి 10: తెలంగాణ రాష్ట్ర సాధనలో మిలియన్ మార్చ్ ప్రధాన భూమిక పోషించిందని తెలంగాణ జన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎ. కోదండరామ్ అన్నారు. ఆదివారం తెలంగాణ జేఏసీ ఆధ్వర్యంలో ట్యాంక్‌బండ్‌పై మిలియన్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు వారం రోజుల ముందే మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేసేందుకు చాలా మంది ఉద్యమకారులు విడివిడిగా నగరానికి వచ్చి ఉద్యమంలో పాల్గొన్నారని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ విద్యావంతుల వేదిక అధ్యక్షుడు అంబటి నాగయ్య మిలియన్ మార్చ్ జరిగి 14 ఏండ్లు అయిన సందర్భంగా పోతన విగ్రహం వద్ద ప్రతిజ్ఞ చేయించారు. ప్రొఫెసర్ పీఎల్ విశ్వేశ్వర్‌రావు, అంబటి శ్రీనివాస్, బైరి రమేశ్, ధర్మార్జున్, రమేశ్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

మహిళలతోనే దేశాభివృద్ధి

పురస్కారగ్రహీతలతో మాజీ కేంద్ర మంత్రి ఎస్ వేణుగోపాలాచారి

కాచిగూడ,మార్చి 10 : మహిళలతోనే దేశాభివృద్ధి సాధ్యమని, అందుకు మహిళలందరూ ఒకే తాటిపై ఉంటూ హక్కుల కోసం పోరాడాలని ప్రముఖ పారిశ్రామికవేత్త సి.జ్యోత్స్నశెరువు అన్నారు. తెలంగాణ ప్రైవేటు ట్రాన్స్‌పోర్ట్ మజ్దూర్ మహాసభ ఆధ్వర్యంలో ఆదివారం బర్కత్‌పురలోని జాగృతి భవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆమె హాజరై మహిళలు చట్ట సభల్లో రాణించినప్పుడే సరైన న్యాయం జరుగుతుందని, ఆ దిశగా మహిళలు రాజకీయం గా, ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో (ఉప్పల్) ఎన్. వాణి, సీనియర్ జర్నలిస్టు దేవికరెడ్డి, విష్ణు వందన, గాయత్రి, ప్రియదర్శిని, సౌజన్యలక్ష్మి, భాగ్యలక్ష్మి, సేశసైలజ, రవిశంకర్, సుచన, సుప్రజారెడ్డి, మీన తదితరులు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవంలో పాల్గొన్న జ్యోత్స్నశెరువు, మహిళలు

ఝాన్సీ లక్ష్మీబాయి నారీ శక్తి పురస్కారాల ప్రదానం

ముషీరాబాద్, మార్చి 10: కళాదర్బార్ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాల్లో భాగంగా వివిధ రంగాలలో రాణిస్తున్న మహిళలకు ఝాన్సీ లక్ష్మీబాయి నారీ శక్తి పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి ఎస్. వేణుగోపాలాచారి ముఖ్యఅతిథిగా పాల్గొని ఝాన్సీలక్ష్మీబాయి నారీ శక్తి పురస్కారాలను ప్రదానం చేశారు. నాట్యగురువు స్వాతి సోమనాథ్, సినీ నిర్మాత ఆర్.వెంకట్, కళారఫీ, సంస్థ స్థాపకుడు పొత్తూరి రంగారావు, త్రినాథరావు, చింతలపాటి సురేశ్, అనూష, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

■ టీఎస్ ఆర్టీసీ ఉద్యోగుల సంబురాలు

సుల్తాన్‌బజార్,మార్చి 10 : టీఎస్‌ఆర్టీసీ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వ 21 శాతం ఫిట్‌మెంట్‌ను ప్రకటించడంతో గౌలిగూడలోని హైదరాబాద్ డిపో-1 ఉద్యోగులు ఆదివారం ఘనంగా సంబురాలు నిర్వహించారు. వెల్ఫేర్ బోర్డు కమిటీ సభ్యుడు వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలలో టీఎస్‌ఆర్టీసీ ఉద్యోగులకు 2017 సంవత్సరం వేతన బకాయిలను ప్రకటించడం పట్ల ఉద్యోగులు ప్రభుత్వానికి, ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మిఠాయిలు పంచిపెట్టి సంబురాలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.

– టీఎస్‌ఆర్టీసీ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వ 21 శాతం ఫిట్‌మెంట్‌ను ప్రకటించడంతో మహాత్మాగాంధీ బస్‌స్టేషన్‌లో ఆదివారం సీఆర్ఎం శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్, ఎండీ వీసీ సజ్జనార్, ఈడీలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఇబ్బందులు ఎదుర్కొంటున్న బధిర మహిళా ఉద్యోగులు

సుల్తాన్‌బజార్, మార్చి 10: బధిర మహిళా ఉద్యోగులు కార్యాలయాల్లో క్లిష్ట పరిస్థితులు ఎదుర్కొంటున్నారని దివ్యాంగన్ డెఫ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ మహిళా ఉద్యోగుల కమిటీ అధ్యక్షురాలు టి. ఇందిర అన్నారు. ఆదివారం హనుమాన్ టెక్డీలోని బీసీసీఈ భవన్‌లో డీడీఈఎఫ్ బధిర మహిళా కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ.. బధిర మహిళా ఉద్యోగులను సాధారణ ఉద్యోగులుగా పరిగణించడం సరికాదని అన్నారు. ఈ సందర్భంగా ఆమె డీడీఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు శివప్రసాద్‌తో కలిసి బధిర మహిళా ఉద్యోగులను సన్మానించారు. కమిటీ ఉపాధ్యక్షురాలు బి. స్వర్ణిమ, సంయుక్త కార్యదర్శి హెప్సిబా కుమారి, కార్యవర్గ సభ్యులు అశోకలక్ష్మి పాల్గొన్నారు.

మహిళా ప్రముఖులకు సత్కారం

అంతర్జాతీయ మహిళా దినోత్సవాల సందర్భంగా డాక్టర్ ప్రతిభా లక్ష్మి ఆధ్వర్యంలో ఆదివారం మహిళల కోసం నిర్వహించిన కార్యక్రమంలో మంగహాట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పరమేశ్వరీసింగ్‌ను స్ఫూర్తిదాయక మహిళా అవార్డు-20 24తో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ముఖ్య అతిథిగా పద్మశ్రీ డాక్టర్ మంజుల అనగాని హాజరై పలువురు మహిళా ప్రముఖులను సత్కరించి అభినందనలు తెలిపారు. *– అబిడ్స్, మార్చి 10*

వేటూరి ప్రభాకర శాస్త్రికి నివాళి

సభలో మాట్లాడుతున్న పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త

ముషీరాబాద్, మార్చి10: చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో జరుగుతున్న శతాబ్ది పూర్వ మహనీయుల యాదిలో భాగంగా ఆదివారం ప్రముఖ సాహితీవేత్త, కవి వేటూరి ప్రభాకర శాస్త్రి సంస్మరణ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త ముఖ్య అతిథిగా పాల్గొని ప్రభాకర శాస్త్రి చిత్ర పటానికి పూమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సంస్కృతంలో విశేష పాండిత్యం గల వేటూరి ప్రభాకర శాస్త్రి ప్రామాణికమైన తెలుగు భాషా పండితుడని కొనియాడారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జయసూర్య, గుండవరపు గీతాదేవి, బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భాషా పండితుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తా

భాషా పండితుల ఆత్మీయ సమ్మేళనంలో ప్రసంగిస్తున్న హర్షవర్ధన్‌రెడ్డి

తెలుగు యూనివర్సిటీ, మార్చి 10 : సుదీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న భాష పండితుల సమస్యలను ప్రభుత్వం దృషికి తీసుకువెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానని టీపీసీసీ అధికార ప్రతినిధి గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి హామీ ఇచ్చారు. నాంపల్లిలోగల ప్రకాశం హాల్‌లో ఆదివారం నిర్వహించిన భాషా పండితుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని భాషా పండితులకు ప్రమోషన్లు తదితర సమస్యలను సీఎం రేవంత్ దృష్టికి తీసుకువెళ్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాషా పండితులు వివేక్‌భవాని, ఎండీ అమీర్‌పాషా, డాక్టర్ ఎస్. విజయభాస్కర్, ఉమాకర్‌రెడ్డి, పి. సత్యనారాయణ, కాంతికృష్ణ, యుగంధర్‌రెడ్డి తదితరులు పాల్గొని ప్రభుత్వానికి తమ సమస్యలను ఏకరువు పెట్టారు.

శ్రీసాయి నటరాజ అకాడమీ వార్షికోత్సవం

రవీంద్రభారతి, మార్చి10 : శ్రీసాయి నటరాజ అకాడమీ ఆఫ్ కూచిపూడీ డ్యాన్స్ 35వ వార్షికోత్సవం రవీంద్రభారతిలోని మెయిన్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పద్మశ్రీ అవార్డు గ్రహీత ఉమామహేశ్వరి, శ్రీసాయి నటరాజ అకాడమీ నాట్య గురువు రమాదేవి విచ్చేసి 40 మంది విద్యార్థులతో కూచిపూడి నృత్య ప్రదర్శను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి చిన్నారిలో సరస్వతి, లక్ష్మీదేవి కనిపించారని ఇంత వైభవంగా తీర్చిదిద్దిన గురువు రమాదేవికి దుర్గామాత ఆశీస్సులు ఉండాలని వేడుకున్నారు. డాక్టర్ కళాకృష్ణ, సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత భాగవతుల సేతురాం, డాక్టర్ వనజ ఉదయ్, డాక్టర్ సజని పాల్గొన్నారు.

సాయి నటరాజ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఉమామహేశ్వరి, నాట్యగురువులు

ముదిరాజ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా దేవేందర్

ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా పులి దేవేందర్ ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం హనుమాన్‌టేక్డీలోని వెనుకబడిన తరగతుల సాధికారత సంస్థ(బీసీసీఈ)భవన్‌లో మెపా నాల్గవ రాష్ట్ర స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర స్థాయి సభ్యులందరి ఏకగ్రీవ తీర్మానంతో పులి దేవేందర్ ముదిరాజ్‌ను రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బొట్లపల్లి సంజీవన్‌కుమార్ ముదిరాజ్, గౌరవ అధ్యక్షుడుగా బోయిని జగన్‌మోహన్ ముదిరాజ్, ఆర్థిక కార్యదర్శిగా కోల కరుణాకర్‌తో పాటు 50 మంది రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొట్లపల్లి సంజీవన్‌కుమార్, దాసరి వీరన్న, నర్సింహులు, వెంకటయ్య, విజయ్ కుమార్, వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు. *– సుల్తాన్‌బజార్, మార్చి 10*

■ ఉచిత వైద్య శిబిరానికి స్పందన

కింగ్‌కోఠి కామినేని ఆసుపత్రిలో మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

సుల్తాన్‌బజార్, మార్చి 10: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కింగ్‌కోఠి కామినేని ఆసుపత్రిలో నిర్వహిస్తున్న మహిళావైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని ఆసుపత్రి చైర్మన్ కామినేని సూర్యనారాయణ అన్నారు. ఈ మేరకు ఆదివారం కింగ్‌కోఠి లోని కామినేని దవాఖానలో మహిళలకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 8 నుంచి ప్రారంభమైన ఈ శిబిరంలో ఆదివారం వరకు మూడు వందల మంది మహిళలకు ఉచితంగా రక్త పరీక్షలు, స్కానింగ్ నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ నెల 15వ తేదీ వరకు అన్ని రకాల టెస్ట్‌లు, స్కానింగ్ ఉచితంగా నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ బిరంలో మహిళలకు కంప్లీట్ బ్లడ్ పిక్చర్, కంప్లీట్ యూరిన్ ఎగ్జామినేషన్, థైరాయిడ్ ఫంక్షన్ టెస్ట్, గైనకాలజీ కన్సల్టేషన్, అల్ట్రా సౌండ్ అబ్డామెన్ స్కానింగ్‌లు కింగ్ కోఠి కామినేని దవాఖానలో ఉచితంగా నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ ఉచిత పరీక్షలను నిర్వహించుకోవాలనుకునే వారు 7815978159 నంబర్‌లో సంప్రదించాలని ఆయన కోరారు.

■ అన్నదానం

చిక్కడపల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం సమీపంలో అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సింగారపు రమేశ్‌గుప్తా, దాతలు ప్రొద్దుటూరి నర్సింహారావు, చేవూరి లక్ష్మణ్, చేవూరి బాలకృష్ణ, సురేందర్‌గుప్తా , సంఘం ప్రధాన కార్యదర్శి చేపూరి లక్ష్మణ్, అదనపు కార్యదర్శి బాలకుమార్, చిట్టిమళ్ల శ్రీనివాస్, ప్రాజెక్ట్ చైర్మన్ తోడుపునూరి రవీందర్, ఎం.శ్రీనివాస్, రమేశ్, శ్రీనివాస్, శంకరయ్య ,అడ్వకేట్ వెంకట్, సుబయ్య, కేవీవీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. *– చిక్కడపల్లి,మార్చి 10*

■ కరాటే నేర్చుకోవడానికి విద్యార్థులు ముందుకు రావాలి

ఆత్మరక్షణకు కరాటే ఆయుధంలా పనిచేస్తుందని కర్ణాటక సాహిత్య మందిర్ అధ్యక్షుడు విఠల్‌జోషి అన్నారు. జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా ఆధ్వర్యంలో బ్లాక్ బెల్ట్ గ్రేడింగ్‌లో ఉత్తీర్ణులైన 16 మంది కరాటే విద్యార్థులకు ఆదివారం కరాటే బెల్టుల ప్రదానోత్సవం బర్కత్‌పుర కర్ణాటక సాహిత్య మందిర్‌లో నిర్వహించారు. నర్సింహమూర్తి, హెల్ప్‌లీగ్ కరాటే కోచ్ దామోదర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు. *– కాచిగూడ, మార్చి 10*

ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకానికి దరఖాస్తులు



గుడిమల్కాపూర్ డివిజన్‌లోని ఉప్పర్ బస్తీ కమ్యూనిటీ హాల్లో స్థానికుల నుంచి చేతి వృత్తుల వారిని ఆదుకునేందుకు గాను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక బీజేపీ నాయకులు రక్షిత్ సాగర్, ముఖేశ్‌సాగర్ తదితరులు. *– కార్వాన్, మార్చి 10*

డ్రైనేజీ పనులు పూర్తి చేయండి

కాచిగూడ, మార్చి 10: స్థానిక ప్రజల సహకారంతో డివిజన్‌ను అభివృద్ధి చేస్తానని కార్పొరేటర్ ఉమాదేవి అన్నారు. కాచిగూడ డివిజన్‌లోని రహమత్‌బాగ్, చెప్పల్‌బజార్ తదితర ప్రాంతాల్లో ఆదివారం పర్యటించి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా డ్రైనేజీ పనులను పూర్తి చేయాలని జలమండలి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నగర బీజేపీ ఉపాధ్యక్షుడు కన్నె రమేశ్‌యాదవ్, భీంరాజ్, ఆర్.సంతోష్, సూలం రవి యాదవ్, వాసు తదితరులు పాల్గొన్నారు.

ఎరుకలను ఆదుకోవాలని వినతి

తెలంగాణలోని ఎరుకల సంఘం వారి కోసం సామాజిక భవనం నిర్మాణంతో పాటు ఎరుకల కులస్తులకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని కోరుతూ తెలంగాణ ప్రదేశ్ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి గౌడ్‌కు వినతిపత్రం అందజేసిన తెలంగాణ ఎరుకల సంఘం నాయకులు కూరాకుల క్రిష్ణ, బుడా సత్యనారాయణ, యాదగిరి, డి. క్రిష్ణ సాయి, రమేశ్, రాములు, వంశీ తదితరులు. *– కార్వాన్, మార్చి 10*

అమావాస్య పూజలు

అమావాస్యను పురస్కరించుకొని ఆదివారం ఎంజీబీఎస్‌లోని గోశాలలో గోవులకు గ్రాసాన్ని అందించి ప్రత్యేక పూజలను నిర్వహించిన జాంబాగ్ కార్పొరేటర్ రాఖేశ్ జైస్వాల్ తదితరులు. *– అబిడ్స్, మార్చి 10*

అమ్మవారి ఆలయంలో పూజలు

అమావాస్యను పురస్కరించుకుని ఆదివారం లంగర్‌హౌజ్ డివిజన్ అంబేద్కర్ నగర్‌లో ఉన్న గుండ్లపోచమ్మ ఆలయంలో చైర్మన్ వసంతరెడ్డి, కిట్టుగౌడ్, మధుసూదన్, శివకుమార్, జయరాజ్, జగదీశ్ తదితరులు పాల్గొని ఘనంగా పూజలు నిర్వహించిన అనంతరం అన్నదానం చేశారు. *– మెహిదీపట్నం, మార్చి 10*

బీసీల సంక్షేమానికి అనేక పథకాలు

చిక్కడపల్లి, మార్చి 10 : బీసీల సంక్షేమ, అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు అనంద్‌గౌడ్ అన్నారు. గాంధీనగర్ డివిజన్ ఓబీసీ సామాజిక సమ్మేళనం ఆదివారం జవహర్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా అనంద్ గౌడ్, కార్పొరేటర్ ఎ.పావని వినయ్‌కుమార్, బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్‌కుమార్, సదానంద్ ముదిరాజ్, ముషీరాబాద్ ఓబీసీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ ఉమేశ్ తదితరులు హాజరయ్యారు. గాంధీనగర్ డివిజన్ ఓబీసీ మోర్చా లక్ష్మణ్‌యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన కుల సంఘాల నాయకులు పద్మశాలి సంఘం నాయకుడు రచ్చశ్రీనివాస్, యాదవ్ సంఘం ప్రకాశ్ యాదవ్, ముదిరాజ్ సంఘం నుంచి బాలకృష్ణముదిరాజ్, రజక సంఘం నుంచి నర్సింహ, గౌడ సంఘం సుంచి విజయ్‌కుమార్ గౌడ్, వివిధ సంఘాల నాయకులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

సావిత్రి బాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించిన కార్వాన్ బీసీ ఐక్య వేదిక ప్రతినిధులు

సావిత్రీబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఆనంద్‌గౌడ్, కార్పొరేటర్ పావని

సావిత్రిబాయి పూలే వర్ధంతి

కాచిగూడ,మార్చి 10: ఆదివారం కాచిగూడ మహిళా కార్యాలయంలో సావిత్రిబాయి పూలే వర్ధంతిని నిర్వహించారు. అనంతరం ఓబీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వి.దానకర్ణాచారి హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మహిళా సమాఖ్య జాతీయ కమిటీ చైర్‌పర్సన్ ఎం.భాగ్యలక్ష్మి, రవికుమార్, ప్రదీప్‌సువర్ణ, మహేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు సావిత్రిబాయి పూలే ఆదర్శంగా నిలిచిందని బీసీ ఐక్య వేదిక సలహాదారు బండారి శ్రీనివాస్ అన్నారు. సావిత్రిబాయి పూలే 126వ వర్ధంతిని పురస్కరించుకొని కార్వాన్ బీసీ ఐక్య వేదిక అధ్వర్యంలో గుడిమల్కాపూర్ డివిజన్‌లోని శారదానగర్ చౌరస్తాలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బండారి శ్రీనివాస్ పాల్గొని సావిత్రిబాయి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్వాన్ బీసీ ఐక్య వేదిక ప్రతినిధులు నర్సింగ్‌దాస్, కొల్లూరి అనీల్, సి. శంకర్, అంబటి శ్రీనివాస్, జింక క్రిష్ణ, నర్సింగ్‌రావు, దేవర వంశీ, పవన్‌సింగ్ , వేణు గౌడ్, సురేందర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మంచినీటి పంపిణీ



మెహిదీపట్నం: నిలోఫర్ దవావఖానకు వచ్చే రోగులకు వేసవిని దృష్టిలో ఉంచుకొని దవాఖాన సమీపంలో ఎమ్మెల్యే మహ్మద్ మాజిద్ హుస్సేన్, స్థానిక కార్పొరేటర్ ఆరీఫ్ రిజ్వాన్‌లతో కలిసి ఉచిత మినరల్ వాటర్ పంపిణీని ఆదివారం ప్రారంభించారు.

గ్లకోమా పై అవగాహన కలిగి ఉండాలి

తెలుగుయానివర్సిటీ : నాంపల్లి నియోజవర్గం మెహిదీపట్నంలో గల సరోజినిదేవి కంటి దవాఖాన ఆవరణలో గ్లకోమా వారోత్సవాలను ఎమ్మెల్సీ ప్రభాకర్‌రావు, దవఖాన సూపరింటెండెంట్ డాక్టర్ రాజలింగం, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ మోదిని, గ్లకోమా స్పెషలిస్టు డాక్టర్ వెంకటరత్నంతో కలిసి ప్రారంభించి కంటి పరీక్షలను ప్రతి ఒక్కరూ నిర్వహించుకోవాలని సూచించారు.

అరుంధతి నగర్ బస్తీ అధ్యక్షుడిగా శ్రీనివాస్‌యాదవ్

చిక్కడపల్లి, మార్చి 10 : గాంధీనగర్ డివిజన్ అరుంధతినగర్ బస్తీ అధ్యక్షుడిగా మెరుగు శ్రీనివాస్ యాదవ్ విజయం సాధించారు. ఆదివారం అధ్యక్ష పదవికి ఎన్నికలు నిర్వహించారు. మొత్తం 295 ఓట్లు పోల్ కాగా అందులో మెరుగు శ్రీనివాస్ యాదవ్‌కు 230, ప్రత్యర్థి వజ్రాల సరస్వతికి 62, 3 ఓట్లు చెల్లనివిగా పరిగణించారు. శ్రీనివాస్ యాదవ్ 168 ఓట్లతో విజయం సాధించారు.

మహిళ అదృశ్యం

కవాడిగూడ, మార్చి 10: మహిళ అదృశ్యమైన ఘటన గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. ఇన్‌స్పెక్టర్ డి.రాజు తెలిపిన ప్రకారం.. సికింద్రాబాద్‌లోని జీరాకు చెందిన పర్విన్(30)కు మానసిక పరిస్థితి బాగాలేదని సికింద్రాబాద్‌లోని మానసిక హోంలో ఉంచారు. ఆదివారం పర్విన్ తల్లి ఆమెను చూడడానికి వెళ్లడంతో బయటకు వచ్చిన పర్విన్ పారిపోయింది. దీంతో గాంధీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

విజేతలకు మెడల్స్, ప్రశంసా పత్రాలను అందజేసిన ఏసీపీ చంద్రశేఖర్

అబిడ్స్, మార్చి 10: విద్యతో పాటు క్రీడల్లో రాణించినప్పుడే విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని ఛత్రినాక అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సీహెచ్ చంద్రశేఖర్ అన్నారు. ఈ మేరకు ఆదివారం బ్రదర్స్ బాక్సింగ్ క్లబ్ ఆధ్వర్యంలో శివాజీ మహరాజ్ 394వ జయంతిని పురస్కరించుకొని బాక్సింగ్ క్రీడాకారులకు ఛాంపియన్‌షిప్ 2024 నిర్వహించారు. ఈ పోటీలకు ఏసీపీ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. లెలంగాణ సిటిజెన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎం. రాజ్‌నారాయణ్ ముదిరాజ్ మాట్లాడుతూ.. విద్యార్థులకు క్రీడలు ఎంతగానో దోహదం చేస్తాయని అన్నారు. ఏసీపీ చంద్రశేఖర్ విజేతలకు మెడల్స్, ప్రశంసా పత్రాలని అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇండియా కోచ్ దుర్గాప్రసాద్, కొమ్మగల్ల బాలక్రిష్ణ, ఆర్. మధుసూదన్‌రావు, జాజాల రవి ముదిరాజ్, బాశెట్టి లెనిన్‌బాబు, బ్రదర్స్ బాక్సింగ్ క్లబ్ కోచ్ ప్రతాప్ ప్రదీప్, శ్రీక్రిష్ణతోపాటు జంటనగరాల బాక్సింగ్ క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జ్యోతిష్యం భవిష్యత్‌కు మార్గదర్శకం

తెలుగు యూనివర్సిటీ, మార్చి 10 : జ్యోతిష్యం మూఢనమ్మకం కాదని మంచి భవిష్యత్‌కు మార్గదర్శకమని ప్రొఫెసర్ సాంబశివరావు అన్నారు. ఎన్ఎస్ లైవ్ ఆస్ట్రో సంస్థ ఆధ్వర్యంలో జ్యోతిష్య పండితులకు జ్యోతిష్య శిరోమణి, జ్యోతిష్యగురువు, జ్యోతిష్య భీష్మ, జ్యోతిష్య అచార్య, జ్యోతిష్య వాస్తు పండిట్, జ్యోతిష్య వాస్తు రత్న, జ్యోతిష్య విశారద, జ్యోతిష్య బ్రహ్మ పురస్కారాల ప్రదానోత్సవం తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో ఆదివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. జ్యోతిష్యంలో విస్తృత పరిశోధనలు జరగాలని ఆకాంక్షించారు. ఎన్.ఎస్ లైవ్ ఆస్ట్రో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ నరసింహస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గోపినాథ్, ఎస్.వి రమణారావు, అరుణ్‌కుమార్ పాల్గొని జ్యోతిష్యం విశిష్టతను వివరించారు. జ్యోతిష్య శాస్త్రాన్ని ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో కోర్సులను నిరంతరం అందిస్తున్నామని ఔత్సాహికులు 965247 5566నంబర్‌లో సంప్రదించవచ్చని నరసింహస్వామి సూచించారు.

12న బూత్ అధ్యక్షుల సమ్మేళనం హాజరుకానున్న అమిత్‌షా

కాచిగూడ,మార్చి 10: ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ మూడవసారి అధికారంలోకి రావడం ఖాయమని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గౌతం రావు అన్నారు. ఆదివారం బర్కత్‌పుర నగర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 12న బూత్ అధ్యక్షుల సమ్మెళానికి ముఖ్యఅతిథిగా కేంద్ర మంత్రి అమిత్‌షా హాజరుకానున్నట్లు, అందుకు భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంట్ కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, బీసీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి కేశబోయిన శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.